రాజధాని పరిధిలో మరో ప్రమాదం

- టిప్పర్ ఢీ కొని మహిళ మృతి
- లారీ డ్రైవర్ పరారీ

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

టిప్పర్ ఢీ కొని రాజధాని మహిళ మరణించిన ఘటన గుంటూరు జిల్లా అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... వడ్డమాను గ్రామానికి చెందిన దేగల వెంకాయమ్మ(42), నారాయణ దంపతులు గ్రామంలో చిల్లర దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణానికి కావాల్సిన సామాగ్రి కోసం దంపతులిద్దరూ కలిసి విజయవాడ వెళ్లారు. సరుకులు తీసుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై గ్రామానికి వస్తుండగా రాయపూడిలోని హోసన్న మందిరం జంక్షన్ మలుపు వద్ద టిప్పర్ ఢీ కొట్టింది. ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న వెంకాయమ్మ లారీ కింద పడి అక్కడికక్కడే మరణించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

సమీక్షలతో సరా..?

రాజధానిలో రోడ్డు ప్రమాదాలపై అధికారులు సమీక్షలతో సరిపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజధానిలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని సిఆర్‌డిఎ, ఎడిసి, పోలీసు అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారే గాని రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు మాత్రం తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వాహనాల అతివేగం నియంత్రణ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు, సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం, రోడ్డు భద్రతా నియమాల అమలుపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

'అనంత'లో

కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి బిజెపి యత్నం

ప్రజాశక్తి - అనంతపురం

ఢిల్లీలో జరుగుతున్న నిరసనలకు వ్యతిరేకంగా బిజెపి నాయకులు అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి గురువారం ప్రయత్నించారు. నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. అంబేద్కర్ సర్కిల్ నుంచి ర్యాలీగా వచ్చి సప్తగిరి సర్కిల్‌లోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో కాంగ్రెస్ కార్యాలయంలోనూ ఆ పార్టీ సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌తో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని విడుదల చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై చర్యలు తీసుకోకుండా ప్రశ్నిస్తున్న వారిపై బిజెపి దాడులకు పాల్పడటం పిరికిపంద చర్య అంటూ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

2,500 కాదు...

పదివేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలి

- విజయనగరంలో నిరుద్యోగుల ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి - విజయనగరంటౌన్

ప్రభుత్వం ప్రకటించిన 2,500 కానిస్టేబుల్ పోస్టులను రద్దు చేసి పది వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యాన గురువారం నిరుద్యోగులు విజయనగరం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద రాస్తారోకో చేశారు. కోట జంక్షన్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ మూడు లాంతర్లు, కన్యకా పరమేశ్వరి కోవెల మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు సాగింది. అనంతరం అక్కడ బైఠాయించి ధర్నా చేశారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సిహెచ్.హరీష్ మాట్లాడుతూ బాబు వస్తే జాబ్ అని చెప్పి కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు జాబ్ కేలండర్ ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్ల తర్వాత జాబ్ లెస్ కేలండర్ విడుదల చేయడం అన్యాయమన్నారు. 19 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతూ... జాబ్ కేలండర్‌లో 2,500 పోస్టులు చూపడం దారుణమన్నారు. ఐదేళ్ల నుంచి ఉద్యోగాలు భర్తీ చేయనందున వయో పరిమితిని 35 ఏళ్లకు పెంచాలని కోరారు.

భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగులు

నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే చలో విజయవాడ చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిరుద్యోగి నవీన్ మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలో నిరుపేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువత కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన చెందారు. రూముల్లో ఉంటూ రీడింగ్ హాళ్లలో చదువుకుంటూ, ఒకవైపు పస్తులు ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం డిఆర్ఒ సత్తిబాబుకు వినతి అందజేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువత నిరుద్యోగులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అప్పలరాజుకు రిమాండ్

- అంపోలు జైలుకు తరలింపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస

మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు పలాస కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయనను గార మండలంలోని అంపోలు జైలుకు తరలించారు. తనయుడు అరవ్ వర్మ ఈనెల పదో తేదీన గొర్రెల కాపరి దుబ్బ దానయ్య మృతికి కారణమైన ఘటనలో కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న అభియోగంపై ఆయనను ఈనెల 22న అరెస్టు చేసి, కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రమాద ఘటనలో ఆయన పాత్రపై పోలీసులు విచారణ చేశారు. గురువారం సాయంత్రం వరకు పోలీసు స్టేషన్‌లోనే ఉంచారు. పోలీసులు అల్పాహారం, భోజనం ఏర్పాటు చేసినా సీదిరి అప్పలరాజు నిరాకరించారు. ఉదయం 11 గంటల సమయంలో అప్పలరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంగా ఉండడంతో ఆయనను కోర్టుకు తీసుకు వెళ్లలేదని తెలిసింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో పలాస సిహెచ్‌సికి తరలించి మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరం తగ్గడంతో పలాస కోర్టుకు తరలించారు.సోంపేటలో అప్పలరాజు బెయిల్ కోసం వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఇదే జైలులో కుమారుడు అరవ్ వర్మ రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అరవ్ వర్మ బెయిల్ శుక్రవారానికి వాయిదా పడింది.

పోలీసుల వలయంలో జంట పట్టణాలు

అప్పలరాజు అరెస్టు నేపథ్యంలో పలాస, కాశీబుగ్గ జంట పట్టణాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లే రహదారుల్లో బారికేడ్లు పెట్టి పోలీసులను మోహరించారు. అప్పలరాజు అరెస్టు నేపథ్యంలో పార్టీ నాయకులు ఎవరూ పలాస రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాలను పరిశీలిస్తున్న మంత్రులు నారాయణ, డోలా బాల వీరాంజనేయ, గొట్టిపాటి రవికుమార్

రైతుల త్యాగాల ఫలితమే అమరావతి

- రాజధానిలో పర్యటించిన మంత్రులు

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రైతుల త్యాగాల వల్ల అమరావతి నిర్మాణం జరుగుతోందని పలువురు మంత్రులు తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ అశోక్‌రెడ్డి పర్యటించారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, ఐకానిక్ భవనాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాలు, రహదారులు తదితర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాల వద్ద మీడియాతో మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి మొరటు మూడుముక్కలాట ఆడారని, ఇప్పుడు మావిగన్ అంటున్నారని ఎద్దేవా చేశారు. రవికుమార్ మాట్లాడుతూ... రాజధాని అమరావతి నివాసయోగ్యమైన నగరంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని చెప్పారు. గతంలో 30 వేల ఎకరాలకు తక్కువ కాకుండా రాజధాని ఉండాలని జగన్ మద్దతిచ్చి, ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అయోమయం సృష్టించారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.07/2026-27, తేది: 21.07.2026
పని పేరు: [illegible] పని విలువ రూ.75,95,681/-. [illegible] ప్రారంభ తేది: 27.07.2026, ఉ.11 గం.ల నుండి. మిగతా వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం: 9490165319.
DIPRNo: 20997/CL/ADVT/1/1/2021-22

ఐటిఐ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HOUSING FINANCE
[illegible] సిఐఎన్ నెం.: U65993MH2005PLC158168
ఇ మెయిల్ ఐడి : compliance@fasttrackhfc.com వెబ్‌సైట్ : www.itihousing.com
డిమాండ్ నోటీసు
[illegible]
LHKAVO1824-250007530 — 20.07.2026 / 09.07.2026 — Rs. 6,11,275/- as on 20/07/2026
LHKAV00724-250007964 — 20.07.2026 / 09.07.2026 — Rs. 15,54,846/- as on 20.07.2026
LLOGL01825-260011175 — 20.07.2026 / 09.07.2026 — Rs. 10,98,018 as on 20.07.2026
[illegible]
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్, తేది : 24.07.2026

భౌతిక స్వాధీనత నోటీసు
ICICI Bank
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 [illegible] బెంగళూరు-560068
[illegible]
1. [illegible] 238605500138 — [illegible] 1-27-18/9 [illegible] 18 మార్చి 2026 — April 18, 2026 Rs. 2,01,70,746.99/- — ప్రకాశం
[illegible]
తేది : జూలై 24, 2026
ప్రదేశం : ప్రకాశం
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank
[illegible]
1. [illegible] 238605500138 — [illegible] — April 18, 2026 Rs. 2,01,70,746.99/- — ప్రకాశం
[illegible]
తేది : జూలై 24, 2026
ప్రదేశం : ప్రకాశం

punjab national bank
ఎఆర్ఎమ్‌బి సికింద్రాబాద్
[illegible] 500034
స్వాధీనత నోటీసు
(స్థిరాస్తి కొరకు) రూల్ 8(1) క్రింద
[illegible] రూ.6,73,96,366/- [illegible]
స్థిరాస్తి (ఆస్తి) వివరణ
[illegible]
తేది: 21-07-2026

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
అనుబంధం-4 స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)
[illegible]
1. AP/ONG/ONGL/A000000964 — 17-04-2026 — రూ.8,02,767/- — 21-07-2026
2. AP/ONG/ONGL/A000000276 — 17-04-2026 — రూ.4,52,715/- — 21-07-2026
3. AP/GNT/CHRL/A000000058 — 17-03-2026 — రూ.9,11,846/- — 21-07-2026
[illegible]
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 23-07-2026

ఆల్కెమిస్ట్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్ నెం. U74999DL2002PLC117052
ఇ-మెయిల్: admin@alchemistarc.com, వెబ్‌సైట్: www.alchemistarc.com
బహిరంగ ప్రకటన
[illegible]
2 PRR1143547 [illegible] రూ. 6,30,034/- [illegible]
[illegible]
తేది : 24.07.2026

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India
ఇంకొల్లు బ్రాంచి, డోర్ నెం.9-93, హిందు భవన్, పర్చూరు రోడ్డు, ఇంకొల్లు, బాపట్ల జిల్లా, ఎపి-523167. ఫోన్: 08594-244198
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]
స్థిరాస్తి వివరణ
[illegible]
రిజర్వుధర: రూ.12,00,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.1,20,000/-
ఇ-వేలం తేది & సమయం: 25-08-2026 ఉ 11.00 గం.ల నుండి సా 05.00 గం.ల వరకు
[illegible] https://baanknet.com [illegible] www.bankofindia.bank.in/tenders [illegible]
తేది: 20.07.2026, ప్రదేశం: ఇంకొల్లు